# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: తెలంగాణ సంపుటి : 1 సంచిక : 04 మంగళవారం 13- 8-2024 పేజీలు : 4 వెల రూ.- 3



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954


# కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచారం



హైదరాబాద్,ఆగస్ట్12 **మన వెలుగు** కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో 31 ఏండ్ల ట్రైనీ డాక్టర్‌పై ఆస్పత్రి ప్రాంగణంలో హత్యాచారం జరిగినట్లు ఆరోపణలు రావడం దిగ్భ్రాంతిని కలిగించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితురాలి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులకు సానుభూతి తెలిపారు. ఇది భరించాల్సిన అంశం కాదని, మరీ ఇంత క్రూరత్వానికి ఒడిగట్టిన వారెవరినీ వదిలిపెట్టకూడదని ఎక్స్ వేదిగా డిమాండ్ చేశారు.మమతా బెనర్జీ ప్రభుత్వం నేరస్తుడిని పట్టుకోవడంతోపాటు బాధితులకు న్యాయం చేస్తుందని విశ్వసిస్తున్నానని చెప్పారు.

ఈ ఘటనపై నిరసన తెలుపుతున్న వైద్యులకు సంఘీభావం ప్రకటించారు. దవాఖానలో వైద్యులు సురక్షితంగా ఉండలేకపోతే, మన ఆడపిల్లలు ఎక్కడైనా క్షేమంగా ఉంటారా అని ప్రశ్నించారు.కాగా, కోల్‌కతాలో ఆర్‌జీ కర్ కాలేజీలో 28 ఏండ్ల ట్రైనీ డాక్టర్ హత్యకు గురయ్యారు. శుక్రవారం రాత్రి

- మిగతా 2లో పేజిలో

## అవయవదాన ప్రతిజ్ఞల కోసం

# క్యూఆర్ కోడ్ విడుదల

### వీసీ సజ్జనార్ అవయవదాన ప్రతిజ్ఞ..

### క్యూఆర్ కోడ్ విడుదల

### ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపు

**కామినేని ఆస్పత్రిలో అవయవదాన అవగాహన ప్రచారం ప్రారంభం**

**తెలుగు రాష్ట్రాల్లో ఈ పవిత్ర కార్యంపై అవగాహన పెంచాలని లక్ష్యం**




, హైదరాబాద్: **మన వెలుగు** మన దేశంలో ఎవరైనా మరణించిన తర్వాత వారి దేహాలను ఖననం లేదా దహనం చేస్తుంటారని, అలా చేసేముందు వారి శరీరంలో ముఖ్యమైన అవయవాలు దానం చేస్తే మరో 8 ప్రాణాలు బతుకుతాయని అదనపు డీజీపీ, తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. మరణానంతరం తాను తన అవయవాలు దానం చేస్తున్నట్లు ఈ రోజు ప్రతిజ్ఞ చేస్తున్నానని, ప్రజలందరూ కూడా ఈ విషయంలో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో అవవయదాన అవగాహన ప్రచారం ప్రారంభ కార్యక్రమంలో ఆయన ఈ మేరకు ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచవ్యాప్తంగా




## తుమ్మల నాగేశ్వర్‌రావుకు మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్

సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ క్రెడిట్ కాదని గుండెల మీద చేయి వేసుకోని చెప్పమనండి..

మంత్రి తుమ్మలకు హరీశ్‌రావు సవాల్

2 లో



## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

2 లో

అప్రమత్తం చేసిన వాతావరణ శాఖ

# 15 ఆగష్టు వేడుకలకు గోల్కొండకోట ముస్తాబు



### ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ శాంతికుమారి

### 15న తొలిసారి జెండా ఎగురేయనున్న సిఎం రేవంత్





# కూటమి సర్కార్ కుట్ర..

విజయవాడ:**మన వెలుగు** ఏపీ విద్యారంగంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకువచ్చిన సంస్కర ణలకు కూటమి సర్కార్ తిలోదకాలు పలి కింది. విద్యారంగంలో తెచ్చిన సంస్కర ణలను ఆపేయాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయిం చింది.వైఎస్ జగన్‌కు పేరు రాకుండా చేయాలనే ఉద్దేశ్యం తో సంస్కరణలపై వేటు వేస్తోంది...ఏపీలో వైఎస్ జగన్ ప్రభుత్వం తెచ్చిన కీలక సంస్కరణలను ఆపేయాలని ప్రభు త్వం నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్ నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు అధికారికంగా ప్రకటించారు. ఇదే సమయంలో సీబీఎస్‌ఈ సిలబస్‌ను కూడా ఎత్తేస్తామని ఆయన తెలి పారు. ఇక, బైజూస్ ట్యాబ్‌లు దండగ అంటూ టీడీపీ ముద్ర వేసింది. పిల్లలకు ఇచ్చే ట్యాబ్‌ల పంపిణీకి కూడా మంగళం పాడేయాలని కూటమి సర్కార్ నిర్ణయించుకుంది.

- మిగతా 2లో పేజిలో

# గొలుసుకట్టు చెరువులకు రక్షణ

### నాలాల ఆక్రమణల తొలగింపు

### చెరువు అడుగుల్లో భూములు కొనొద్దు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక




హైదరాబాద్,ఆగస్ట్12 **మన వెలుగు**

గొలుసుకట్టు చెరువులన్నీ పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. చెరువులకు నీటిని మళ్లించే నాలాలు పూడుకుపోయాయని, అవకాశవాదం వల్ల గొలుసుకట్టు చెరువులన్నీ మాయమయ్యాయని, చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో ఎవరూ స్థలాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. సోమవారం రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. చెరువుల పరిరక్షణకు అందరితో కలిసి మేథోమదనం చేస్తామని, పార్కు స్థలాలు పరిరక్షించే కాలనీ సంఘాలను సమర్థిస్తామని, పార్కు స్థలాల్లో ఫెన్సింగ్ వేసేందుకు కాలనీ సంఘాలు సహకరిస్తు న్నామని, బస్తీ వాసుల మెరుగైన జీవన ప్రమాణాలు పెరగాలని, నందగిరి హిల్స్ సొసైటీతో మాకు ఎలాంటి

- మిగతా 2లో పేజిలో

## మెడికో హంతకులను వదిలేది లేదు



- ఎంతటి వారున్నా శిక్షించి తీరుతాం
-అవసరమైతే కేసు సిబిఐకి అప్పగిస్తా
-కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం మమత

వివరాలు 2లో

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు · తెలుగు దినపత్రిక
మంగళవారం 13 ఆగష్టు 2024

# అవయవదాన ప్రతిజ్ఞల కోసం క్యూఆర్ కోడ్ విడుదల

(మొదటి పేజి (తరువాయి)

ప్రతియేటా ఆగస్టు 13వ తేదీని ప్రపంచ అవయవదాన దినోత్సవంగా చేసుకుంటారు. దీనిపై ఉన్న అపోహలను తొలగించి, మరింతమందిని ఈ దిశగా ప్రోత్సహించేందుకు, అవయవదానంపై అవగాహన కల్పిచేందుకు ఈ కార్యక్రమం చేపడతారు. ఈ సందర్భంగా కామినేని ఆస్పత్రుల సీఓఓ గాయత్రీ కామినేని మాట్లాడుతూ.. "గౌరవనీయులైన వీసీ సజ్జనార్ ఈ కార్యక్రమానికి వచ్చి అందరికీ స్ఫూర్తినిస్తున్నందుకు ఆయనకు ధన్యవాదాలు. ఇక్కడ అనేకమంది రోగులు తమకు జీవితంలో లభించే సెకండ్ ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నారు. దాదాపు 14 వేల మందికి పైగా వ్యక్తులు అవయవమార్పిడి కోసం ఎదురుచూస్తున్నారు. అందుకే మనమంతా స్పందించాలి. అవయవదాన ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఇక్కడ మేం ప్రారంభిస్తున్నాం. ప్రతి ఒక్కరూ పేర్లు నమోదుచేసుకుని, ఇక్కడ ఉన్నవారికి ఒక ఆశ కల్పించాలని కోరుతున్నాను.

రాబోయే సంవత్సరాల్లో జాతీయ సగటును మించి మన తెలుగు రాష్ట్రాల్లో అవయవ దానాలు జరగాలని ఆశిస్తున్నాను. ప్రస్తుత సమాజంలో మాత్రం పరిస్థితి అలా లేదు. దాతల కోసం ఎదురుచూపులు తప్పట్లేదు. అవయవదానం అంటే ప్రాణాన్ని నిస్వార్థంగా మరొకరికి దానం చేయడమే. అలా చేయడం ద్వారా మరో ఎనిమిది మందిలో మనం చిరంజీవులుగా ఎప్పటికీ ఉండిపోతాం. నేనూ ఇప్పటికే అవయవదాన ప్రతిజ్ఞ చేశాను. మీరంతా నాతో కలిసొస్తారని ఆశిస్తున్నా. మనమంతా కలిసి ఒక ప్రభంజనంలా ఈ అవయవదాన సత్కార్యాన్ని ముందుకు తీసుకెళ్దాం. వ్యాధులతో బాధపడుతున్న దశ నుంచి కొత్త జీవితంలోకి అడుగుపెట్టేందుకు చాలామంది సిద్ధంగా ఉన్నారు. వాళ్ల కథలు వింటే మీ హృదయాలు కరుగుతాయి" అని తెలిపారు.

# కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచారం

(మొదటి పేజి (తరువాయి)

అర్ధనగ్న స్థితిలో బాధితురాలి మృతదేహం లభ్యమైంది. ఆమెపై లైంగికదాడి జరిగినట్టు నిర్ధారణ అయింది. నిందితుడు సంజయ్‌రాయ్‌ని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. శుక్రవారం రాత్రి అతడి విరిగిన ఇయర్‌ఫోన్ వైద్యురాలి హత్య జరిగిన సెమినార్ రూమ్‌లో దొరికింది. అదే అతడిని పట్టించింది. ఆ రోజు తెల్లవారుజామున 4 గంటలకు ఎమ్మర్జెన్సీ భవనంలోకి వెళ్తున్నప్పుడు బ్లూటూత్ డివైజ్ అతని మెడలో ఉంది. 40 నిముషాల అనంతరం బయటకు వచ్చేటప్పుడు అది అతడి మెడలో లేదు. కొంతసేపు పెనుగులాట తర్వాత డాక్టర్‌ను గొంతు పిసికి చంపినట్టు నిందితుడు అంగీకరించాడని పోలీసులు చెప్పారు. ఆ సమయంలో నిందితుడు మద్యం మత్తులో ఉన్నాడన్నారు. సంజయ్ రాయ్‌కు ఇదివరకే నాలుగుసార్లు పెండ్లిండ్లు అయ్యాయి. అయితే అతని ప్రవర్తన కారణంగా ముగ్గురు భార్యలు అతడిని వదిలి వెళ్లిపోగా. నాలుగో భార్య గత ఏడాది మరణించింది. సంజయ్ రాయ్ పోలీస్ పౌర వాలంటీర్‌గా పనిచేస్తున్నాడు

# మెడికో హంతకులను వదిలేది లేదు

కోల్‌కతా,ఆగస్ట్12పశ్చిమ బెంగాల్ లో జూనియర్ మెడికో మర్డర్ పై ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ స్పందించారు. సోమవారం ఉదయం మృతురాలి ఇంటికెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన మమత.. కేసును వారం రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారు. ఆగస్టు 18 నాటికి పోలీసులు దర్యాప్తు పూర్తి చేయకపోతే సీబీఐకి అప్పగిస్తామని తెలిపారు. కేసులో ఎంతమంది నిందితులున్నా..వారందరినీ ఆదివారంలోగా అరెస్ట్ చేస్తామన్నారు. ఈ కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆమె పోలీసులకు డెడ్ లైన్ విధించారు. మరో వైపు మెడికో మర్డర్ పై ఆందోళనలు మరింత ఉధృతమవుతున్నాయి. ఖీఉ కర్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సందీప్ ఘోష్ తన పోస్టుకు రిజైన్ చేశారు. అటు దేశ వ్యాప్తంగా పలు రకాల వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రకటించింది. హాస్పిటల్స్ జూనియర్ డాక్టర్ల భద్రతకు కేంద్రం ప్రోటోకాల్ రిలీజ్ చేయాలని ఫోర్డా డిమాండ్ చేసింది. అటు బాధిత కుటంబానికి పరిహారం చెల్లించాలని ఫోర్డా స్పష్టం చేసింది.

# తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

హైదరాబాద్,ఆగస్ట్12: తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. తెలంగాణలో 2 రోజుల పాటు వానలు పడతాయని సూచించింది. నిర్మల్, భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కొత్తగూడెంలో వర్షాలు పడతాయని పేర్కొంది. ఇక భాగ్యనగరం హైదరాబాద్‌లో తేలికపాటి వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. సికింద్రాబాద్‌లో కూడా వర్షాలు పడతాయని పేర్కొంది.నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వర్షంలో ముందుకు కదలలేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు ఆకాశం మేఘావృతమై ఉంది. భారీ వర్షం కురుస్తుందని ఐఎండీతెలిపింది. ఆదివారం రాత్రి పలుప్రాంతాల్లో రికార్డు స్థాయి వర్షం పడింది.

ఉస్మానియా యూనివర్శిటీ ప్రాంతంలో సుమారు 90 మిల్లీమీటర్ల రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. ఎన్‌సీహెచ్ కాలనీలో 87.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అడిక్‌మెంట్‌లో 80.8 మిల్లీమీటర్లు.. బౌద్ధనగర్‌లో 80.9. మి.మీ. బారీ వర్షం కురిసింది. ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు, భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే నాలుగైదు జిల్లాలకు అధికారులు అరెంజ్ అలెర్టు జారీ చేశారు. ముఖ్యంగా జీహెచ్‌ఎంసీకి సంబంధించి సోమవారం సాయంత్రం, రానున్న రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నిన్న అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం 7 గంటల వరకు హైదరాబాద్ నగర ప్రాంతాలు షేక్‌పేట, టోలీ చౌక్, ఉత్తరపల్లి, రాజేంద్ర నగర్, లంగర్ హౌస్, ఉస్మానియా, తార్నాక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

అలాగే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మణికొండ, హైటెక్‌సిటీ, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఫిలింనగర్, భరత్‌నగర్, బోరబండ, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, కోఠి ప్రాంతంలో కుండపోత వాన పడింది. ఉప్పల్, ఎల్‌బీనగర్, ఎస్ఆర్ నగర్‌లోనూ వర్షం దంచికొట్టింది. భారీ వర్షంతో పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయం అయ్యాయి. ఈ క్రమంలో పలుచోట్ల వాహనదారులు తమ వాహనాలను రోడ్డు పక్కన నిలిపివేశారు.

# పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండకోట ముస్తాబు







హైదరాబాద్,ఆగస్ట్12): రేవంత్ రెడ్డి పంద్రాగస్టు వేడుకలను గోల్కొండ కోటపైనే ప్రారంభిస్తారు. సీఎం హోదాలో ఆయన తొలిసారి గోల్కొండపై త్రివర్ణ పతాకం ఎగురవేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి 2023 స్వాతంత్ర్య వేడుకల వరకు మాజీ సీఎం కేసీఆరే గోల్కొండపై జెండా ఎగురవేసేవారు. కాగా.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలిసారి జెండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలు వివరిస్తూనే.. గత బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రసంగం సాగనుంది. ముఖ్యమంత్రి సహా, ప్రముఖులు గోల్కొండ కోటకు తరలిరానుండటంతో ఏర్పాట్లను సీఎస్ శాంతకు మారి సోమవారం పరిశీలించారు.

అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి గోల్కొండలో ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. వర్షం కురిస్తే.. వేడుకలకు హాజరయ్యేవారు తడవకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. వీఐపీలు రానున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు, పార్కింగ్ పై దృష్టి సారించాలని పోలీసులను ఆమె ఆదేశించారు. కాగా.. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఓ వైపు సీఎస్ ఆదేశాలతో అధికారులు పరుగులు పెడుతుంటే.. అదే స్థాయిలో గోల్కొండ కోట ముస్తాబవుతోంది. ఏటా రాష్ట్ర ప్రభుత్వం గోల్కొండలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. జెండా వందనం చేసేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు రానున్న నేపథ్యంలో అనేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖుల ముందు నిర్వహించే పరేడ్‌కి సంబంధించి రిహార్సల్స్ కూడా జరుగుతున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, ఈ పరేడ్ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

# తుమ్మల నాగేశ్వర్‌రావుకు మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్

హైదరాబాద్ : సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ క్రెడిట్ కాదని గుండెల మీద చేయి వేసుకోని చెప్పమనండి అని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు.సీతారామ ప్రాజెక్టు నా జీవిత కల.. దాన్ని కేసీఆర్ సాకారం చేశారని గతంలో ఇదే తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడారని హరీశ్‌రావు గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామని బీరాలు పలికిన కాంగ్రెస్ నాయకులు.. కేసీఆర్ సాధించిన విజయాలను మీవిగా చెప్పుకోవడానికి తాపత్రయం పడుతున్నారంటేనే అది మా నైతిక విజయానికి సూచిక. మీ తండ్లాట చూస్తుంటే మేం నైతికంగా గెలిచినట్లే. ఈ ఎనిమిది నెలల కాలంలో ఒక్క మంచి పని కూడా చేయలేదు

సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కోసం మేం కృషి చేస్తుంటే ఇదే కాంగ్రెస్ నాయకులు కోర్టుల్లో కేసులు వేశారు. ఈ ప్రాజెక్టు శంకుస్థాపన చేసిన సందర్భంగా



తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు తన జీవిత కల, ఆకాంక్ష అని చెప్పారు. ఈ రోజు మాత్రం అదే తుమ్మల నాగేశ్వర్ రావు మాట మార్చారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం బీఆర్ఎస్ పార్టీ ఘనత కాదని తుమ్మలను గుండెల మీద చేయి వేసుకోని చెప్పమనండి. కేసీఆర్ లేకుండా ఉంటే అంత గొప్పగా సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగేదా..? సీతారామ కేసీఆర్ కల.. ఇది ఆయన కృషి ఫలితం. చాలా దూరదృష్టితో కేసీఆర్ ఆలోచించారు అని హరీశ్‌రావు తెలిపారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్‌లో కూడా కొన్ని మండలాలు, నియోజకవర్గాలు వదిలిపెట్టేసింది. ప్రతి ఏడాది కృష్ణాలో ఆలస్యంగా నీరు రావడంతో ఒక పంట మాత్రమే వేసేవారు. గోదావరిని ఒడిసి పట్టుకుని ఖమ్మం జిల్లా ప్రవహిస్తోంది.

రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్‌లో నీటి సామర్థ్యం 3 వేల క్యూసెక్కులు. కానీ సీతారామ ప్రాజెక్టుకు 9 వేల క్యూసెక్కులు తెచ్చే విధంగా కేసీఆర్ ఆలోచించారు. ఓట్ల కోసం ప్రాజెక్టులు నిర్మించరుఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించే విధంగా సీతారామ ప్రాజెక్టుకు కేసీఆర్ రూపకల్పన చేశారు అని హరీశ్‌రావు తెలిపారు.

# కూటమి సర్కార్ కుట్ర..

(మొదటి పేజి (తరువాయి)

మరోవైపు.. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అమలుపైనా నీలినీడలు కమ్ముకున్నాయి. వచ్చే ఏడాది నుండి ఎత్తేసే ఆలోచనలో ఉన్నట్టు అశోక్ బాబు తెలిపారు. ఇక, ఇప్పటికే టోఫెల్ శిక్షణను ప్రభుత్వం నిలిపివేసిన విషయం తెలిసిందే. కాగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలు తేవాలని వైఎస్ జగన్ ఎంతగానో ప్రయత్నించారు. కార్పొరేట్ పాఠశాలతో పోటీ పడేందుకు ఆధునిక పద్ధతులను తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే టోఫెల్, ఐబీ సిలబస్, సీబీఎస్‌ఈ సిలబస్, బైజూస్ వంటి వాటిని వైఎస్ జగన్ అమలుచేశారు. దీంతో, వైఎస్ జగన్‌కు పేరు రావొద్దని భావించిన చంద్రబాబు.. సంస్కరణలు అన్నింటినీ ఎత్తేయాలని చూస్తున్నారు. కార్పొరేట్ స్కూళ్లకు మేలు చేసేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో సంస్కరణలపై వేటు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందు తన పార్టీ ఎమ్మెల్సీలు, ఎల్లో పత్రికలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రచారం చేయిస్తున్నారు. క్రమంగా ఒక్కో సంస్కరణపై చంద్రబాబు వేటు వేసుకుంటూ వస్తున్నారు.

## తెలంగాణ కాంగ్రెస్‌లో ముసలం..



హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో జెండా మోసిన వారికి న్యాయం జరగడం లేదన్నారు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు. కష్టపడిని వారిని పట్టించుకోవడం లేదని కామెంట్స్ చేశారు.గోషామహల్‌లో తనకు ఓడిపోయే సీటు ఇచ్చారని ఆరోపించారు.కాగా, సునీతా రావు తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ అమలు చేస్తున్న నారీ న్యాయ్ తెలంగాణలో జరగడం లేదు. అసెంబ్లీ టికెట్ వదులుకుంటే రూ. 5కోట్లు ఇస్తానని బీఆర్ఎస్ నేత గడ్డం శ్రీనివాస్ ఆఫర్ ఇచ్చాడు. అయినా నేను వదులుకోలేదు. ఓడిపోయే గోషామహల్ టికెట్ నాకు ఇచ్చారు. నాకు బీజేపీ, బీఆర్ఎస్ నుంచి టికెట్ ఇస్తానని ఆఫర్ ఇచ్చారు. చివరకు బీజేపీ మహిళా అధ్యక్షురాలి పదవి కూడా ఇస్తానని చెప్పారు..

# గొలుసుకట్టు చెరువులకు రక్షణ

(మొదటి పేజి (తరువాయి)

ఒప్పందం లేదని, చందానగర్‌లో గతేడాది బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులిచ్చారని, ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే హైడ్రా చర్యలు తప్పవని రంగనాథ్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో మెరుగైన ఫలితాలు చూస్తారని, బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితికి తీసుకొస్తామని హెచ్చరించారు. అక్రమంగా అనుమతులు ఇచ్చే అధికారులపై విచారణ చేసి ప్రభుత్వానికి వివరిస్తామన్నారు. జిహెచ్‌ఎంసి పరిధిలో చెరువులు, కుంటలు అన్నీ కలిపి 400కిపైగా ఉన్నాయని, హైడ్రా చెరువలను ప్రధానంగా తీసుకుందని, ఎన్‌ఆర్‌ఎస్‌సి నివేదిక ప్రకారం 44 ఏళ్లలో చాలా చెరువు కనుమరుగు అయ్యాయని, చాలా చెరువులు 60 శాతం, కొన్ని 80 శాతం అక్రమణలకు గురయ్యాయని, దీంతో చెరువుల పరిధిలోని ఆక్రమణలను గుర్తిస్తున్నామని, చెరువల ఆక్రమణలను అడ్డుకోకపోతే హైదరాబాద్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలోనే హైడ్రాకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సిబ్బందిని సమకూరుస్తుందని, హైడ్రాకు త్వరలోనే ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఉంటుందని, ప్రజల నుంచి హైడ్రాకు వందలాది ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు.

2500 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో హైడ్రా పరిధిలో ఉందని, దశల వారీగా హైడ్రా పని చేస్తుందని తెలియజేశారు. తొలి దశలో ఆక్రమణలను అడ్డుకోవడం హైడ్రా చేసే పని అని, రెండో దశలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ ఉంటుందని, మూడో దశలో చెరువుల పూడిక తీసి వాన నీటిని మళ్లించి పునర్జీవనం కల్పించడం జరుగుతుందని ఆయన వివరణ ఇచ్చారు.

# రేపు, ఎల్లుండి విశాఖ నేతలతో వైఎస్ జగన్ భేటీ

తాడేపల్లి: ఉమ్మడి విశాఖలో ఎమ్మెల్సీ ఎన్నికలపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోకస్ పెట్టారు. ఈక్రమంలోనే ఉమ్మడి విశాఖ జిల్లా నేతలతో వైఎస్ జగన్ వరుసగా రేపు, ఎల్లుండి సమావేశం కాబోతున్నారు.కాగా, విశాఖ ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీ ఎన్నికపై వైఎస్ జగన్ దృష్టిసారించారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఉమ్మడి విశాఖలో ఐదు నియోజకవర్గాలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీలతో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. కాగా.. రేపు, ఎల్లుండి మిగిలిన నియోజకవర్గాల నేతలు ఆయన సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీ కారణంగా ఇతర నాయకులు జగన్‌ను కలిసేందుకు అవకాశంలేదని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వెల్లడించింది.ఇక, ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స



సత్యనారాయణ నేడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం వైఎస్సార్‌సీపీదేనని ధీమా వ్యక్తం చేశారు.

# గురుకుల పాఠశాలలపై నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



మెట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 12 : బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా వ్యవస్థ గురుకుల పాఠశాలలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వివి రావు పేట్ గ్రామంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో 7 నెలల కాలంలోనే 36 మంది విద్యార్థులు వివిధ కారణాల వల్ల మృతి చెందడం దురదృష్టకరమని ఎంతో భవిష్యత్తు కలిగిన విద్యార్థులు అకారణంగా మృతి చెందడం పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ప్రకటించా లని మరియు ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మావల జెడ్పి పాఠశాలలో జికె బుక్స్, ఎక్సామ్ ప్యాడ్ లను పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి



ఆదిలాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 12 :
మావల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుని వరంగల్ జిల్లా తాడ్వాయి ఎస్ఐ గా విధులు చేపడుతున్న పూర్వ విద్యార్థి ననిగంటి శ్రీకాంత్ రెడ్డి సోమవారం తాను చదువుకున్న పాఠశాలకు తనవంతు సహాయం చేయాలని సంకల్పించి విద్యార్థులకు జనరల్ నాలెడ్జి బుక్స్, ఎక్సామ్ ప్యాడ్ లను నేడు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తో కలిసి సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులను వీటిని స్వయంగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు
సరోజ, ఉపాధ్యా యులు సంతోష్ కుమార్, మధు, సుదర్శన్, సుధారాణి, మహేష్, రమాబాయి, కుసుమ, పూర్వ విద్యార్థి అట్ల దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వృత్తి రీత్యా ఎంతో దూరంలో ఉన్నా సొంత ఊరిని, చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా సేవాభావంతో సహాయం చేయడం ఎందరికో ఆదర్శమని అన్నారు.

# రాజీలేని పోరాటాలు చేయడంలో ముందుంటాం

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గెడం కేశవ్

ఆదిలాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 12 :
ఏ.ఐ.ఎస్.ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని జిల్లా కేంద్రంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించిన జిల్లా ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి గెడం కేశవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ దేశ స్వాతంత్రం రాకపూర్వమే దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం గా లక్నో మహానగరంలో భగత్ సింగ్. రాజ్ గురు.సుకుదేవ్. ఆజాదుల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్రుద్దీన్ బాస్. ప్రేమ్ నారాయణ భార్గవ్ నాయకత్వాన 1936 ఆగస్టు 12న ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆవిర్భవించింది బ్రిటిష్ సామ్రాజ్య వాదుల బానిస చేర నుంచి మాతృభూమి విముక్తి కై సాగిన విరోచిత స్వాతంత్ర ఉద్యమంలో పోత్తిళ్లలోనే పిడికిలి బిగించి స్వాతంత్రం మా జన్మ హక్కు అని మా అంతం చూసినా స్వాతంత్రోద్యమ పంతం వీడమంటూ నినదించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని భరతమాత బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థులు విప్లవ కిశోరుల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశంలోనే ఏకైక మొనగాడి సంఘం ఏ.ఐ.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘం అని ఈ సంఘం ద్వారా పోరాటాలు త్యాగాలే



ధ్యేయంగా స్వాతంత్రానంతరం విద్యార్థి విద్యా పరిరక్షణకై శాస్త్రీయ విద్యా. కామన్ విద్యా విధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 88 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు గల్లి నుండి ఢిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలు ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారే ధ్యేయంగా చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినదించి తెలంగాణ రైతాంగ పోరాటంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని విరోచిత పోరాటాలు 18 సంవత్సరాలకే ఓటు హక్కు ఉద్యమం మలిదశ తెలంగాణ పోరాటంలో హాస్టల్లో సమస్యలపై విద్యా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకుల సమస్యలపై పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలను సాధించింది ఏ.ఐ.ఎస్ .ఎఫ్అని భవిష్యత్తులో జగిత్యాల జిల్లాలో ఉన్నటువంటి గవర్నమెంట్ హాస్టల్స్ . సాంఘిక సంక్షేమ హాస్టల్స్. గాని అలాగే గవర్నమెంట్ స్కూల్స్
. గవర్నమెంట్ కాలేజీల్లోడిగ్రీ కళాశాలల్లో గాని మౌలిక వసతులతో పాటు బోధనా సిబ్బందిని నియమించకపోతే ప్రై వేటు పాఠశాలల్లో కళాశాలలో ఫీజుల నియంత్రణ ప్రభుత్వం విస్మరిస్తే ఖచ్చితంగా భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన చేసి రాజీలేని పోరాటాలకు మరింత సిద్ధంగా ఉంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాబ్రెజ్ ఖాన్ , వైష్ణవి,కళ్యాణి,విద్యార్థులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల ఆత్మహత్యలు రాష్ట్రంలో చాలా బాధాకరం

## - మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి 10 లక్షలు ఆర్థిక సాయం అందించాలి
## - తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు తరి రాజశేఖర్

మెట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 12 :
జర్నలిస్టులకు ప్రతినెల ప్రభుత్వం జీతం కేటాయించాలని తరి రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తరి రాజశేఖర్ మాట్లాడుతూ, మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి ఐదు రోజుల లోపు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని, రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, వారి కుటుంబ పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు తప్పవని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు తరి రాజశేఖర్ హెచ్చరించారు. నాలుగు రోజుల వ్యవధిలో ఉత్తర తెలంగాణ ప్రాంతంలో జరిగిన ఇద్దరు జర్నలిస్టుల ఆత్మహత్యలు జర్నలిజంపై ఆధారపడి బతుకుతున్న వారి జీవితాల్లోని దుర్భర పరిస్థితులకు అద్దం పడుతున్నాయని అన్నారు. మంగళవారం గోదావరిఖని పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నాయిని మధునయ్య, శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలో మరో యువ పాత్రికేయుడు యోగి రెడ్డి కుమార్తెతో సహా ఆత్మహత్యలు తమను కలచి వేశాయని అన్నారు. యాజమాన్యాల నుండి జీతభత్యాలు లేకపోయినా, సమాజ హితమే లక్ష్యంగా అనేకమంది జర్నలిజం వృత్తిపట్ల ఆకర్షితులై, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా కొనసాగుతున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలోనూ 200 మందికి పైగా జర్నలిస్టులు ఆర్థిక పరిస్థితులు, అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ మాదిగ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీలకు సమాంతరంగా, జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చి, దానికి తగినన్ని నిధులు కేటాయించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ బ్యూరోక్రాట్ల చేతుల్లో, మీడియా అకాడమీ ఒక సంఘానికి నేతృత్వంవహిస్తున్న నేత కనుసన్నల్లో నడుస్తుండడం వల్ల,యావత్ తెలంగాణ జర్నలిస్టు సమాజానికి ఈ వ్యవస్థల పట్ల సంపూర్ణ విశ్వాసం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడుతున్న అన్ని సంఘాల ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ తెలంగాణ జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను ప్రభుత్వం రూపొందించాలని, ఇందుకుగాను అని సంఘాల నేతలతో సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్న విధంగా తెలంగాణలో జర్నలిస్టుల పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఆరోగ్య భీమా పథకం రూపొందించాలని, రాష్ట్రంలో పత్రిక యాజమాన్యాలకు జారీ చేస్తున్న ప్రకటనలు నుండి



ప్రభుత్వం కొంత మొత్తాన్ని రికవరీ చేసి దానిని జర్నలిస్టుల సంక్షేమం కోసం వేయించాలని తరి రాజశేఖర్ డిమాండ్ చేశారు.

# దేశ ప్రజలకు లబ్ధి చేకూర్చే బడ్జెట్ ఇది

- కాంగ్రెస్ పార్టీ నాయకులు బడ్జెట్ పై విమర్శలు చేయడం సరికాదు
- రాష్ట్రానికి 51 వేల కోట్ల రూపాయలు సంవత్సరంలో రానున్నాయి
- స్వయంగా రాష్ట్ర మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రస్తావించారు -ఎంపి నగేష్


ఆదిలాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 12 : గత నెల 23న కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దేశ ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా ఉందని ఆదిలాబాద్ ఎంపీ నగేష్ అన్నారు. ఇటీవల కాంగ్రెస్ నాయకులు కేంద్ర బడ్జెట్ పై ఆరోపణలు విమర్శలు చేయడంపై ఖండించారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంపీ నగేష్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ .. కేంద్ర బడ్జెట్లో 9 అంశాలను ప్రాముఖ్యతగా తీసుకొని యువకులను నైపుణ్యాలను వెలికి తీసి, శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించనున్నామన్నారు. చాలా దూర దృష్టితో 48 లక్షల వేల కోట్లు బడ్జెట్ పాస్ కావడం జరిగింది అన్నారు. బడ్జెట్ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేకమైన మాటలు విమర్శలు చేశారన్నారు. బడ్జెట్ ఏ విధంగా ప్రిపేర్ చేశారని రాష్ట్రానికి నిధులు కేటాయించలేదని ఆరోపణ



చేశారు. మేధావులు, చదువుకున్న వాళ్ళు తెలుసు.. కేంద్ర బడ్జెట్ రాష్ట్రాలకు ఏ విధంగా నిధులు కేటాయిస్తుందో వాళ్లు అర్థం చేసుకున్నారు. రాష్ట్రానికి 51 వేల కోట్లు కేంద్రం నుండి బడ్జెట్ ఇవ్వనున్నారు అన్నారు. ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ఆర్థిక పద్దుల్లో చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. కేంద్రానికి వచ్చే పన్నులు రూపంలో 26 వేల 242 కోట్లు ,21 వేల కోట్లు, రుణాల రూపంలో 3009 కోట్ల రూపాయలు కేంద్రం నుండి నిధులు రాష్ట్రానికి వస్తున్నాయని స్వయంగా రాష్ట్ర మంత్రి ప్రకటించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, ఆదినాథ్ ఆకుల ప్రవీణ్, జోగు రవి, విజయ్, ధోని, జ్యోతి, దయాకర్, నగేష్ రెడ్డి, మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 12 : ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
మంగళవారం 13 ఆగస్టు 2024

# ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేయడం నేరం




## - గంజాయి, డ్రగ్స్ కు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దు

## -సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి-లి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 12 :
జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగిం చడం వల్ల కలిగే నష్టలపై, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, సైబర్ మోసాల నివారణ పై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమంలో బాగంగా సోమవారం పోలాసలోని అగ్రికల్చర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని సూచించారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ 1985 ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత భలోపేతం చేస్తున్నట్లు తెలీపరు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించి న సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇది అత్యంత అమానుష చర్య అని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్షణం కాదని



తెలిపారు. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, అగ్రికల్చర్ కళాశాల డీన్ భారత్ బట్,ఏడిఆర్ శ్రీనివాస్, రూరల్ సి.ఐ కృష్ణారెడ్డి ఎస్ఐ సుధాకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి నివారణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

**- విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలు సాధించాలి- అదనపు ఎస్పీ చంద్రయ్య**




రాజన్న సిరిసిల్ల, ( మన వెలుగు ) ఆగస్టు 12 :
జిల్లా వ్యాప్తంగా పాఠశాల,కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పాఠశాల, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణా మాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమనికి అదనపు ఎస్పీ చంద్రయ్య హాజరై విద్యార్థులకు మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై దిశ నిర్దేశం చేశారు.
డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దాని, యవత ,విద్యార్థులు మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తు లో ఉన్నత స్థానాల్లో ఉండాలన్నారు.విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా నేరాలు చేసే అవకాశం ఉందని,కావున డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో ఉన్నత లక్ష్యాల ను సాదంచాలన్నారు.డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయికి సంబంధించిన సమాచారం డయల్ 100,టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ 87126 56392 ,
లేదా మీ పరిధిలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదన్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ శ్రీనివాస్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్, ఎస్.ఐ అంజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంథని పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా డేగ రమేష్



పెద్దపల్లి, ( మన వెలుగు ) ఆగస్టు : 12 పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐగా డేగ రమేష్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ నేర నియంత్ర ణలో టెక్నాలజీని ఉపయోగిం చుకుంటూ కేసులను త్వరి తగతిన పరిష్కరించ డానికి కృషి చేస్తానన్నారు. మధ్య వర్తులు లేకుండా ప్రజలు స్వతహాగా పోలీస్ స్టేషన్ కు రావాలని ఆయన సూచించారు. అదే విధంగా గంజాయి ఇతర డ్రగ్స్ సరఫరా చేసే వారిని వినియోగించే వారిపై చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ సంబంధించిన నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తామని ప్రజలందరూ పోలీసులకు ఎల్లవేళలా సహకరించాలని ఆయన కోరారు.

# మొబైల్ ఫోన్ పోతే సంబదిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయండి

**జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 8 లక్షల విలువగల 43 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత**






జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 12 :
సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరి గురైన 8 లక్షల విలువబీగల 43 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ... పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సీఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సీఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 468 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని, ప్రతి పోలీస్ స్టేషన్లో నోడల్ అధికారులను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సీఈఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సీఈఐఆర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎమ్ఐఈ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుందన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతిక ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ సీఈఐఆర్ టీం ఆర్ఎస్ఐ కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ మహముద్ , కానిస్టేబుల్ లు మల్లేశం ,అజర్ యాకూబ్ లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు. సాంకేతిక ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీ గారికి ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ , సీఈఐఆర్ టీం ఆర్ఎస్ఐ కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ మహముద్ , కానిస్టేబుల్ లు మల్లేశం ,అజర్ యాకూబ్ ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన మాబ్రతుకులు మారట్లేదు

- **ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తమ వాటాను కేటాయించాలి**
- **ప్రతి జిల్లాలో మోడల్ పశువదశాలను నిర్మించాలి**
- **త్వరలో కరీంనగర్లో ఉమ్మడి జిల్లా ఖురేషి ముస్లిం కటికే సంఘం బహిరంగ సభ**
- **జమియతుల్ ఖురేషి తెలంగాణ అధ్యక్షుడు మొయిజ్ బాబు చౌదరీ**



కరీంనగర్, ( మన వెలుగు ) ఆగస్టు 12 : ప్రభుత్వాలు మారినప్పటికీ తమ కులం బ్రతుకులు మారట్లేదని ప్రభుత్వం తమను అట్టడుగు వర్గాల కేటగిరిలో చేర్చి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తమకు కూడా కేటాయించాలని జమియతుల్ ఖురేష్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ మొయిజ్ బాబు చౌదరి డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుసలాంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను జమియతుల్ ఖురేష్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొయిజ్ బాబు చౌదరి మాట్లాడుతూ గడచిన 80 సంవత్సరాలుగా కరీంనగర్ నగరంలో పురాతన పశు వదశాల నే గత్యంతరంగా మారిందని కరీంనగర్ స్మార్ట్ సిటీగా రూపాంతరం చెందినప్పటికీ హైదరాబాద్ సిద్దిపేట నిజామాబాద్ తరాలు ఆధునిక పశువదశాల నిర్మాణం చేపట్ట కపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తోందని విమర్శించారు. ప్రతి జిల్లాలో మోడల్ పశువదశాలను నిర్మించాలని తమ కటికే కులానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రత్యేక కోటాను కేటాయి ంచాలని డిమాండ్ చేశారు. త్వరలో కరీంనగర్ నగరంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ముస్లిం కటిక కుల బాంధవులను సేకరించి వేలాది మందితో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ముందుగా స్లాటర్ హౌస్ తదితరుల ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం స్థానికులతో వారి సమస్యల పట్ల రాష్ట్ర కమిటీ ఆరా తీసి నోట్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు జిహెచ్ఎంసి కోఆప్షన్ సభ్యుడు జానీ భాయ్, ప్రధాన కార్యదర్శి ఫరీదోద్దీన్ ఖురేషి, మన్సూర్ చౌదరి, బాబుభాయి, షాబుద్దీన్ ఖురేషి, మసూద్ ఖురేషి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ ఖురేషి, అక్బర్ ఖురేషి, ఆమెర్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.